గోలకొండ పత్రిక

ప్రతి బుధవారము శనివారము ప్రకటింపబడును.

REGISTERED No N 45 | హైదరాబాదు—దక్కన్. | REGISTERED No M 2185

సంపుటము ౧ } ప్రభవ సంవత్సర జ్యేష్ఠ బ॥ ౭ బుధవారము. (౨౨ జూన్ ౧౯౨౭) { సంచిక ౧౮.

హిందూ మహమ్మదీయ మైత్రి

(మహాత్మా గాంధీగారు)

„మీరు హిందువులను ఖిలాఫతు ఆందోళనములో చేర్చి యుండనిచో యిటీవల జరిగిన దురాగతముల కవకాశమే కలిగి యుండదు. కావున ప్రస్తుతము కలిగియున్న దుస్థితికి మీరే బాధ్యులు. ఆ కారణమున మీరే యిప్పుడు మరల హిందువులను కాపాడవలెను" అని యొక మిత్రుడు నాకు వ్రాసెను. ఖిలాఫతు ఆందోళన విషయమున నేను చేసిన పనికి నేను పశ్చాత్తాపమును చెందవలసిన పని యేమియును కనబడదు. నా దేశీయులగు మహమ్మదీయులకు నేను నాడిచ్చిన మాటను నెరవేర్చితిని. అప్పుడు వారికి హిందువులు సహాయము చేయకుండుట అపరాధమే యగును. ప్రస్తుత స్థితి యెంతో శోచనీయముగా నుండినను వెనుక ఖిలాఫతు సందర్భమునందు మన దేశమునందు మహమ్మదీయులకు హిందువులు చేసిన సహాయమును మహమ్మదీయుల సంతతివారు ముందు తరతరములుగా కృతజ్ఞతతో స్మరించుచునే యుండవలసి యుండును. ఐకమత్యమునందును దాని ఆవశ్యకత యందును నాకుగల నమ్మకము కొంచెము మాత్రమును తగ్గలేదు. అందులకు నా ప్రాణములను సమర్పించుట వలన లాభము కలుగునెడల అట్లు చేయుటకు నేను సంసిద్ధుడను గానే యున్నాను. నాకు మనోధైర్యము గూడ కలదు. ౧౯౨౪ లో హిందూ మహమ్మదీయ మైత్రికొరకు నే నుపవసించితిని. దానివలన హిందూ మహమ్మదీయ సంఘముల కలహావ్యాధి యంతరించునని నమ్మకమున్నచో మరల నెన్నిరోజులైన నుపవాసము చేయుటకు నేను వెనుదీయను. కాని వారి హృదయములందున్న భేదభావము నుపవాసము నాకట్టి ప్రేరణ చేయుటలేదు. ఆ యుపవాసమునకు ఆత్మశుద్ధి యొనరించునట్టి కర్మమే యైనచో అట్టి తపము చేయుటకు తగిన అర్హతను బడయుటకు

కింకొక ప్రారంభ కర్మము గూడ చేయవలసి యుండును. ఏలననగా ప్రస్తుతము నా యుపవాసమును ప్రారంభించుటకు తగిన పవిత్రత నాకిపుడు లేదు.

మనలో కొందరు పవిత్రమగు మతము పేరట భగవంతుని నామమును అపవిత్ర పరచుచు దుష్కార్యములను గూడ నొనరించుచున్నారని నేనెరుగుదును. గాని పరస్పరము భిన్న మతములవారు పోరాడి చచ్చుట వలనను నెవరును మతమును కాపాడజాలరు. పవిత్రత, వినయము, నిర్భయత్వము మున్నగువానిని పూర్ణముగ బడయగలిగినవారే మతమును కాపాడగలుగుదురు. గాని యితరులు కాపాడజాలరు. అది యొక్కటియే శుద్ధి. అదియే ప్రచారము. అందువలన భారత కాంగ్రెసు సంఘమువారి తీర్మానముపై నేను చెప్పతగినది లేదు. మన హృదయములు మారలేదు. మనకు పరస్పర భక్తి కలుగలేదు. ఈ రెండు ప్రశ్నలతో కూడి యుండనట్టి యే యొడంబడికయైనను గూడ స్థిరమగు నైకమత్యమును కలిగింపజాలదు. ఇట్టి యొడంబడికలు మనః పూర్వకముగా జరుగవలెను. లేనిచో నవి శాశ్వతముగా నుండవు. స్వరాజ్య నిర్ణయము ప్రకారము యీ యొడంబడిక జరిగినచో దానిని స్థిరపరచుటకు పట్టుదలసైన్యాధార మవసరముండదు. హిందూ మహాసభ వారును మహమ్మదీయ మహాసభవారును స్థిరపరచుటయే అంత్య పరిష్కారము కావలెను. దానిని నెరవేర్చుటకు రెండు మతముల నాయకుల గౌరవమే ఆధారముగా నుండవలెను. వారు గౌరవనీయముగా మెలగినచో మరి కలహములు న్యాయముగానో అన్యాయముగానో సాగించి దానివలననే ఫలితమును తేల్చుకొనవలెను. రెండు మతముల వారికిని సమాధానమును కలిగించునదియును ఆ సమాధానమును ఆ యుద్ధ సహాయముచే కొనసాగింపుదనియు పాలకులగు విదేశీయులను వేడుకొనుట దౌర్బల్యమునకు చిహ్నమే యగును గాని స్వరాజ్యార్హతకు చిహ్నము కాజాలదు. కలహించుచున్న ప్రజలపై నాయకు

లనబడువారికి నిజమగు పలుకుబడి లేనిచో యిది యంతయు నిష్ఫలమే యగును. కావున మొదట పలుకుబడిని గడింపవలెను. ఢిల్లీ ఒడంబడిక యీరీతిగా నిష్ఫలమైనది. బక్రీదు పండుగలో దొరతనమువారు ఆ యుద్ధ బలమువలననే శాంతిని నిలుపగలిగిరి. ఇది మనకు శాశ్వతమగు కళంకము.

దౌర్జన్య రాహిత్యమే శరణ్యము. పిరికితనమునకు తావులేదు. కష్టముల ననుభవించుచు తమ్మును తమ స్త్రీలను తమ సొత్తులను కాపాడుకొను పద్ధతిని ప్రజలు గ్రహింపజాలనిచో పోరు సలిపి కాపాడుకొనవలెను గాని మరలను కాపాడవలెననియును శాంతిని నెలకొల్పుమనియును దొరతనము వారిని వేడుకొనుట పౌరుష వంతులకు లక్షణము కాదు.

మనమిట్టుల కొనుచు హీనులముగా నుండినంత కాలము స్వరాజ్య మెట్లు లభించును? అన్ని దేశములలోను వివాదములుండును. అవి మతసంబంధమైనవైనను మరే సంబంధమైనవైనను వానిని మధ్యవర్తుల ద్వారా పరిష్కరించుకొనుట నేర్చుకొనవలెను. మన మైకమత్యమును కలిగియున్నామని పాలకులు గ్రహించునట్లు మనము నడచుకొనవలెను. మన పక్షమును మనము సరిచేసుకొనగలమని ప్రపంచమునకు విదితము గావలెను లేనిచో స్వరాజ్యము రాదు. మన మధ్యవర్తులగా నెన్నుకొనబడిన వివాదములను పరిష్కరించునట్టి నాయకులు మనలో లేనియెడల వారి పరిష్కారముల ప్రకారము నడచుకొనుటకు యిష్టపడని మనలో లేనియెడలను మన స్వాతంత్ర్యమంతయును అడుగంటును. మరల వివేకము కలుగు వరకును మనము పోరాడుటయే కర్తవ్యమగును.

నాగరికతగల వారివలె మధ్యవర్తుల పరిష్కారము ప్రకారము నడచుకొనుటకును అటుల వలనగునట్లు పోరాడి పిరికివారై పరిష్కరించుకొనుటకును గూడ మనమశక్తులమై బ్రిటీషువారి న్యాయస్థానములపైనను

కథా కల్పనము

హాస్యం: చీదెలు

పార్వతీపురములో నొక అసిస్టెంటు కలెక్టరు గారుండిరి. ఆయన కేంబ్రిడ్జి విశ్వవిద్యాలయ పట్టభద్రుడు. ఇంగ్లాండులో ఐ. సి. యస్. పరీక్షప్యాసయినపుడు అంతకుముందే [illegible] తన గోత్రనామమును కాశీపతి నాథుము ధరించెను.

ఒకరోజున ఆ జిల్లా కలెక్టరు గారు తమ యింటికి విందునకు ఈ కాశీపతి గారిని ఆహ్వానము చేసిరి. సాయంకాలము ౫ గంటలకు విందు జరుగును.

అసిస్టెంటు కలెక్టరు గారి భార్య [illegible] ప్రయాణము చేసి ఆ విందునకు పోవలసియున్నది. ఆమె మున తన తండ్రిగారి యొద్దకు [illegible] మును నిగ్రహించుకొని మధ్యాహ్నము రెండుగంటలకు బయలుదేరెను. తాను తెల్లదొర గారి దుస్తులను ధరించి మోటారుసైకిలెక్కెను. ఆయనభార్య స్వచ్ఛమైన హైందవవనితవలె దుస్తులనుధరించి రంగుచీర కట్టుకొని, చక్కగా పుష్పములుముడిచి, నుదుటనింత కుంకుమబొట్టు పెట్టుకొని భర్తతో కలసి ఆ మోటారుసైకిలుమీద ప్రక్క సైడుకారులో ప్రయాణము చేసిపోయెను. సరే, వేళకు కలెక్టరుగారి విందునకు హాజరయిరి. అప్పటికక్కడచేరిన కలెక్టరు, అసిస్టెంటు కలెక్టరు డిప్యూటీకలెక్టరు [illegible] తలకొకరు విచిత్రకథలు చెప్పవలెనని నిర్ణయించుకొనిరి.

డిప్యూటీకలెక్టరు నరసింహముగారు ఆయువచ్చిత కథలు బహు చమత్కారముగా చెప్పగలడు. ఆయన వంతువచ్చినది. ఆయనను కథచెప్పవలసినదని బలవంతము చేసిరి. „అయ్యా! నేను జరిగిన కథనొకటి చెప్పెదను. చెప్పినపిదప నన్ను మరియొకవిధముగా తలంపరాదు. [illegible], నేను బయలుదేరి వచ్చుచుండగా [illegible] దారిలో గమనించి యుండిరి. అసిస్టెంటు కలెక్టరు గారు నాకడ నిలువ నవసరము లేకపోయినను, డిప్యూటీకలెక్టరు నాకడ నిలిచియా ట్లాడవలసియున్నది. అక్కడికి [illegible] తిని మాటలు జాగున్నవారో [illegible] గనున్న వారిని యడుగగా వారిలోనొక వృద్ధుడువచ్చి, „అయ్యా! కొంపమునిగినది. తమరు మా దొరతనముండగనే ఇట్టి నీచకృత్యములు జరుగుచున్నవి” అనెను. „ఏమిజరిగినది” అంటిని. „అయ్యా! నాకన్నులార చూచితిని. ఒక తెల్లదొరగారు మోటారుసైకిలులో పోవుచున్నారు. ఆయన ఒక హిందూ యువతిని సైడుకారులో నుంచుకొని లేచిపోవుచున్నాడు. ఇంతకంటె దౌర్భాగ్యమేమున్నదనెను”.

ఈ కథవిన్న కలెక్టరు కలెక్టరుభార్య అందరును నవ్విరి. అసిస్టెంటు కలెక్టరు ఎన్నడు దొరటోపి తగిలించుకున్నట్లు తోచదు.

(ఎంగుఇండియా)

(౧ వ పుట తరువాయి)

దేశ వారి భద్రతలను [illegible] మన ప్రాప్తి యెటులో మనకు స్వరాజ్యము లభించుట కల్ల. నిరంకుశ ప్రభుత్వముల యొక్క [illegible] తరువాత మరికొంత హెచ్చుగా లభించగల [illegible] నోటులేని [illegible] మనకు మరికొంత ఆదర్శము [illegible] వున్న మనము చేసుకొనవలె [illegible] ఇట్టి [illegible] ముగింపు చూడవలెను. (ఎగుఇండియా)

క్రొత్త రుబాయియ్యతులు

మాకడ నూతన విధముగ గ్లేసుగల రూబాక్రి పెద్ద కాగితములపై ముద్రించిన క్రొత్త రుబాయియ్యతులు విక్రయమునకు సిద్ధముగా నున్నవి. నూరు ప్రతులకు రు. ౩. మాదిరి ప్రతులుకోరువారు అణాతపాలబిళ్ల పంపవలయును.

గోలకొండ ప్రెస్
హైద్రాబాదు.

ప్రకృతి శాస్త్ర ఆవశ్యకత

(శ్రీ టంగుటూరి నారసింహారెడ్డిగారు)

నైజాము రాష్ట్రము యితర నాగరిక దేశముల కంటె, సాంఘిక శక్తులను వెనుకబడియున్నది. ఈ దేశమున నూటికి కొలదిమంది మాత్రము విద్యవచ్చినవారున్నారు. వీరు సహితము పట్టణములయందే కొనింపు నుండ కాని, గ్రామములయందు బొత్తిగా లేరు. మానవునకు ఆహారవస్త్రములు యెంతయావశ్యకమో, విద్యయు నంతేయు ముఖ్యమని తెలిసికొన్న వారు మనలో తక్కువగా నున్నారు. ఉద్యోగము సంపాదింపవలెనని మాత్రము విద్య నేర్చుకొనుట యావశ్యకమను మా యభిప్రాయము మనలో చాలమందికి కుదిరినది. ఇతర దేశీయులవలె నాగరికులమై పరువుగా బ్రతుక దలచితిమేని మన రాష్ట్రములోని ప్రతిమనుష్యునకును విద్య నచ్చుట ముఖ్యము.

ఇక సంఘసంస్కరణ విషయమున్ననో, యిప్పుడిప్పుడు కొందరు స్వార్థత్యాగులు బయలుదేరి సంస్కారము కొరకు ప్రయత్నము చేయుచున్నారు. కాని యిట్టి ప్రయత్నమింకను బాల్యదశలోనున్నది. సంఘసంస్కరణ ప్రయత్నము లన్నియు ప్రస్తుతము పట్టణాదులలోనే జరుగుచున్నవి కాని పల్లెలయందు చాల తక్కువ. పట్టణములలో విద్యావంతులెక్కువగా నుండుటచేత, సంఘాభివృద్ధి కొరకు సంస్కరణ మావశ్యమని అక్కడి వారు గ్రహింపగలిగి యున్నారు. కాని విద్యావిహీనులైన గ్రామస్థులకు మాత్రము, యింకను యీసంగతి తలకెక్కుట లేదు. యుక్తాయుక్త విచక్షణ జ్ఞానము లేక పూర్వపద్ధతులన్నియు శాస్త్రసమ్మతములనియు, కలికాలమగుటచేత యిప్పటివారికి విపరీతబుద్ధులు బుట్టుచున్నవనియు వీరు తలంచుచున్నారు. పూర్వపద్ధతులయెడ వీరికిగల పక్షపాతము వీరి మౌఢ్యము, జూచిన ప్రస్తుతము కొంతకాలము వరకు సంఘసంస్కరణ మసాధ్యమని తోచుచున్నది. ఇంకను కొన్నేండ్లవరకు మన మితర దేశస్థులతో సరిసమానముగా తలయెత్తుకొని తిరుగుటకు వీలులేనటుల కానుపించుచున్నది.

దేశాభివృద్ధికొరకు సంఘసంస్కార మెంత ముఖ్యమో, ప్రకృతి శాస్త్ర జ్ఞానమును నంతయే ముఖ్యము. మనము మన స్త్రీలయెడ తగిన గౌరవము జూపక, వారికి స్వాతంత్ర్యమియ్యక యుండుటయే కాక వారిని చెరయందునుంచి, సేవకుల కంటెను నీచముగా జూచుచు, అడుగడుగునకు వారిపైననవమానపడుచు, విద్య నేర్పక మూఢురాండ్రనుగా జేసి, గృహలక్ష్మిగా భావించుటకు బదులుగా, పిల్లల తయారుచేయు యంత్రములుగా మార్చివేసినందుకు, యితర దేశీయులు మనలజూచి నవ్వుచున్నమాట నిజమే. మాటయైనను పూర్తిగా రాని యెనిమిది బాలికలను పెండ్లియాడి వివాహము చేయుచున్నామనియు వర్ధమానులు, యిష్టాయిష్టములను విచారింపక పశువులను వలె నొకరికొకరికి ముడిపెట్టుచున్నామనియు, యితర దేశీయులు మనల నీచముగా జూచుచున్న మాట సత్యమే. మగవారిలో ఒంటరి అరవదేండ్ల ముసలివానికి, పిల్లలు గలవానికి పదవ పెండ్లి యైనను చేయుటకు సిద్ధముగా నున్నామేగాని, స్త్రీలలో మాత్రము ముక్కుపచ్చలారని బాలికకు సహితము పునర్వివాహము చేయవలయునన్న ఒకరినొకరు గ్రుద్దుకొని చచ్చునంతటి పౌరుషముతో, వాదనలు వాదించుచున్నామని యితర దేశీయులు మనల హాస్యాస్పదముగా జూచుచున్నమాట నిజమే. ఇట్టితర దేశీయులలో నీచముగా జూడబడుట మన కవమానకరమే కాని సంఘ సంస్కారమునందు వెనకబడియుండుట మనకెంతయవమానకరమో ప్రకృతి శాస్త్రజ్ఞాన విహీనులమై యుండుటయంతే యవమానకరము. ఇతర దేశీయులు, మోటారుబండ్లు, విమానములు మొదలగు చిత్రమైన వస్తువులను తయారుజేసి వానివలన కోట్ల రూప్యముల లాభములను బొందుచుండ మనవారికి వానిని జేయువిధమైనను తెలియకుండుట యవమానకరము గాదా? మన యనాగరికత తెలియజేయుట లేదా? ఒక చిన్న గుండుసూది కొరకు సహితము మనమితర దేశీయులపై యాధారపడియుండుట మనకవమానకరము గాదా?

మనదేశము వ్యవసాయముపై యాధారపడియున్నదనియు, భౌతిక శాస్త్రములు మన కనవసరములనియు, కొందరభిప్రాయము. దేశము వ్యవసాయముపై యాధారపడి యున్నంత మాత్రమున మనము నాగరికులమై బ్రతుకుట తప్పా? మన యజ్ఞానమును బారదోలుట తప్పా? ఇదిగాక మనలో నిరుద్యోగులెందరులేరు. వారైనను యీశాస్త్రములను పూర్తిగ నేర్చుకొని, మనదేశమునకు కావలసియున్న కొన్ని కొన్ని వస్తువులైన తయారుజేసిన నెంత బాగుండును. ప్రతిదినము మనదేశమునుండి యితర దేశములకు కోట్లకొలది ధనము పోవుచున్నది కదా. దానిలోనుండి కొంత కొంతయైనను మనదేశమునందే యుండునటుల జేసిన నెంత బాగుండును. పోనీ వ్యవసాయమైనను శాస్త్రప్రకారముగా జేసిన నెంత బాగుండును.

మనదేశీయులు ప్రకృతి శాస్త్రములకు జూపవలసిన శ్రద్ధజూపుట లేదు. మన దేశభాషలయందు యీ శాస్త్రమునకు సంబంధించిన గ్రంథములు తక్కువగానున్నవి. ఈ గ్రంథములకు సహితము మనమితర దేశీయులపైననే యాధారపడవలసి యున్నది. ఆంధ్రభాషయందు ప్రకృతి శాస్త్రములను సంబంధించిన పుస్తకములు చాల తక్కువగా నున్నవి. మొన్నమొన్న విజ్ఞానచంద్రికా గ్రంథమాల వారిచే ప్రచురింపబడిన గ్రంథములు తప్ప వేరేలేవని చెప్పవచ్చును. ఈమండలి వారిచే ప్రచురింపబడిన భౌతిక రసాయన పదార్థ విజ్ఞానాది శాస్త్రములు సులభముగాను అందరికి తెలియునటులను యున్నవిగాని, క్లుప్తముగా నుండుటచే వీని యాధారముపై యీ శాస్త్రముల యందు తగినంత జ్ఞానము సంపాదించుటకు వీలులేదు. తగిన ప్రోత్సాహము జూపకుండుటచే యిప్పుడివిగూడ నాగుటకు కష్టమైనవి. ఇకముందైనను మన దేశీయులు ప్రకృతి శాస్త్రములయందు తగినంత శ్రద్ధజూపి ఆంధ్రభాషయందు క్రొత్త భౌతిక శాస్త్రములను వ్రాయించి మన బాలురకు నేర్పింతురు గాక. సంఘసంస్కరణమునకై మన వాంఛ్రదేశమెంత యుత్సాహముతో పనిజేయుచున్నారో అంతకంటె నెక్కువ యుత్సాహముతో శ్రీ కే. వి. లక్ష్మణరావుగారివంటి మహానుభావులు బయలుదేరి పనిజేయుదురు గాక.

పేలూరు గోసంరక్షణ సమితి

విజ్ఞప్తి

ఈ సమితి యందుండు గోవులు పురాతన కాలపు పాకలలో నివసించుచు ఎండవానల బాధలను పొందుచు వర్ణింపనలవిలేని విచారము కలిగించుచున్నవి. మానవుడు నివసించుటకు గృహనిర్మాణము లెట్లు గావించుకొనునో యట్లే పశువుల కనుకూల మంతకంటె వేయిరెట్లు సౌకర్యము గూర్చు భారము మనపై యున్నది. మానవుడు నిముసమైన తడుపునకు ఓర్చుకొనలేక వెచ్చదనముకొరకు కాలువలు, దుప్పట్లు వెతకికొని చలిబాధ నివారణ గావించుకొనును, అట్టితరి పశువు ఎండవానలకు బాధపడుతూ „అంబా" యని అరచుచు, కంటి అశ్రుధారలు వెలిబుచ్చుచుండ యెటులుండునో మానవునకైనను జాలి బుట్టక మానదు. కాన నోదయాళు మహాశయులారా! గోవులకు శాలలు త్వరలో కట్టించుటకు యెవరికి తోచిన సహాయము వారు చేయుటకు తత్క్షణమే పూనుకొని సర్వశ్రేయస్సు భాగమును తొలగించు గోమాత ఆశీర్వచనములు బడయుడు. ధర్మదాతలు వెంటనే సహాయము చేయగలందులకు కోరుచున్నాము.

పసుపర్తి పురుషోత్తమ.
ముద్దుల వెంకటాచలరాజు.

ఉస్మానియా ఇంటర్ మీడియేటు

మతవర్గము

౧ ఇంగ్లీషు
౨ మూడవ తరగతి
౩ రెండవ

అర్ట్సు

రెండవతరగతి

౫, ౩౭, ౩౮, ౬౮, ౭౦, ౭౪, ౮౧, ౮౪, ౮౫, ౧౦౩, ౧౦౮, ౧౮౯, ౧౯౪, ౧౯౭, ౨౦౦, ౨౧౬, ౨౩౦.

మూడవతరగతి

౧, ౨, ౩, ౬, ౭, ౧౦ (మతము ఫేలు), ౧౪, ౧౫, ౧౮, ౨౧, ౨౪, ౨౬, ౩౦, ౩౫, ౪౦, ౪౧, ౪౨, ౪౯, ౫౨, ౫౩, ౫౫, ౫౭, ౬౦, ౬౨, ౬౫, ౭౫, ౭౬, ౭౭, ౮౩, ౮౬ (నీతి ఫేలు) ౮౮, ౯౨, ౯౪, ౯౬, ౧౦౪, ౧౦౫ (నీతి ఫేలు), ౧౨౧, ౧౪౦, ౧౪౯, ౧౫౨, ౧౫౮, ౧౮౫, ౧౮౬, ౧౯౦, ౧౯౨, ౧౯౩, ౧౯౬, ౧౯౯, ౨౦౮, ౨౧౫, ౨౧౭, ౨౨౦, ౨౨౧, ౨౨౫, ౨౨౮, ౨౪౩, ౨౪౪

ఇంగ్లీషు

౧౬, ౨౩ (నీతి) ౫౬ (మతము) ౬౩ (నీతి) ౯౩ (మతము) ౧౩౯, ౧౩౯, ౧౫౬ (నీ) ౧౫౭, ౧౫౯, ౧౬౧, ౧౬౨, ౧౬౩, ౧౬౪, ౧౮౧ (మతము) ౧౮౯ (మతము) ౨౦౬, ౨౪౧, ౨౪౨

మతము

౪, ౧౧, ౧౭, ౧౯, ౨౧, ౨౮, ౩౧, ౩౨, ౩౩, ౩౪, ౩౯, ౪౩, ౪౪, ౪౬, ౪౭, ౬౪, ౬౯, ౭౧, ౭౨, ౭౭, ౭౮, ౭౯, ౮౦, ౮౯, ౯౦, ౯౧, ౯౫, ౯౭, ౯౮, ౯౯, ౧౦౮, ౧౧౨, ౧౧౩, ౧౨౦, ౧౨౨, ౧౨౬, ౧౩౫, ౧౩౬, ౧౩౭, ౧౪౮, ౧౫౪, ౧౭౨, ౧౭౩, ౧౭౪, ౧౭౬, ౧౭౭, ౧౭౮, ౧౮౦, ౧౯౭, ౧౯౮, ౨౦౨, ౨౧౭, ౨౧౪, ౨౧౯, ౨౨౯, ౨౩౨, ౨౩౩, ౨౩౪, ౨౩౬.

నీతి

౨౫, ౪౦, ౪౧, ౫౬, ౫౮, ౬౬, ౬౭, ౧౦౨, ౧౦౬, ౧౧౦, ౧౧౬, ౧౨౭, ౧౨౮, ౧౨౯, ౧౩౪, ౧౪౪, ౧౪౫, ౧౫౫, ౨౦౪, ౨౦౫, ౨౧౨, ౨౨౭, ౨౨౪, ౨౨౭, ౨౩౮, ౨౩౯, ౨౪౫, ౨౪౮.

అప్పనల్సు

౮, ౧౩, ౪౫, ౬౧ (మ తే౧), ౨౨ ౧౪౮ (మతముతేదు), ౧౬౫ (మతతే౧), ౧౬౬ (నీ౧) ౧౬౭, (నీ౧) ౧౬౯ (మ తే౧) ౧౭౦ ౧౭౧, ౧౭౯, ౨౧౦ (నీ౧)-౨౨౨, ౨౩౫, ౨౪౦, ఏ తరగతియందున్నవారు ౨౧౧, ౨౧౩

నా నారసింగి ప్రయాణము

సుమారు వారముదినములైనది. పట్టుపట్టుబడు న్న పోలీసు ఠాణాలనుండియు ఔరంగాబాదు మొదలైన స్థలములనుండియు పోలీసుజవానులు అధికారులు మొత్తము (౪౦)మందివరకు ఇక్కడికి సమీపముననున్న మిర్జాపల్లి స్టేషనువద్ద నిలిచియున్నారు. వీరందరికి ఈ దినములలో ప్రభుత్వమువారు భత్తాలు యిచ్చుచుం డుటట ఇంతమంది ఇచ్చట ఉండవలసిన అవసరము ఏమి కలిగినదో అని పరదేశినగు నాకు ఆశ్చర్యము తోచెను. "ఏదైన అల్లరిజరుగునని రప్పించిరా" ఏమియని మిర్జాపల్లి స్టేషనువద్ద కనుపడిన ఒక పెద్దమ నిషినడిగితిని. వారు చెప్పినదేమనగా "మహా ఘనతవ హించిన మా నిజాము ప్రభువుగారు ఔరంగాబాదు వెళ్లనున్నారు. కనుక మిర్జాపల్లి స్టేషనునుండి రైలు రోడ్డునకున్న ప్రతిటెలిగ్రాఫుస్తంభమువద్ద ఒక పోలీ సు జవానును ప్రభువుగారి స్పెషలు బండి వెళ్లినప్పుడు నిలువబెట్టెదరు అందుకొరకె ఈ ౪౦ మంది పోలీసు వారిచ్చట కూర్చుబడియున్నారు."

నేను — "ప్రభువుగారు ఔరంగాబాదు ఏతారీఖున వెళ్ళెదరు?"

పెద్ద — తెలియదు.

నేను — "ఎంతకాలమునుండి ఈ జవానులు ఇచ్చటనున్నారు?"

పెద్ద, — "వారముదినములనుండి."

నేను. — "ఇంక ఎన్నిదినములు ఉండెదరు?"

పెద్ద — "ప్రభువుగారెప్పుడో, ప్రయాణము చూసుకొనుటయో తేలువరకు"

నేను — "అంతకాలమువరకు ఈ పోలీసువారి ఉద్యోగపు ఊళ్లలో పీఠములలో అక్రమముగా ఎవరైన ఉంచబడుదురా?"

పెద్ద — "ఉందురు ఇదియు ప్రభుత్వసేవయే కదా!"

నేను — "ప్రభువుగారు ఫలానిదినమున ఫలాని గంటకు బయలుదేరి, గమ్యస్థానము ఫలానిదినమున చేరెదరని ప్రోగ్రాము మీ దేశములో ముందుగా ప్రకటించు ఆచారముండదా?"

పెద్ద — "మీ దేశములో ముందుగా ప్రోగ్రాము ప్రకటింతురా?"

నేను — "తప్పక ప్రకటింతురు లేకపోతే ఎన్ని దినములని ఇల్లు, ఇంతమంది కాచుకొని యుండుటకు వీలగు అదిగాక వ్యయముల నష్టము ప్రభుత్వమునకేకదా మరియు ఆయా గ్రామములలో నుండవలసిన పోలీసువారిచ్చట ఉండుట వలన గ్రామముల క్షేమమునకు భంగము కాదా? ఈ కారణములను బట్టియే మా దేశములో మహా గొప్ప అధికారియైన వైస్రాయి కూడ ఏయేదినమున ఏయేగ్రామమున ఏయేసమయమున నుందురో ముందుగా తెలిపి చేయుదురు."

పెద్ద. — "మీది ఏదేశము?"

నేను — "బెజవాడ బ్రిటీషు ఆంధ్రదేశము."

పెద్ద — మరి సమాధానము వినండి. మీ వైస్రాయిలు, గవర్నరులు, వీరు కేవలము నౌకరులు నౌకరులనుమాట ఇట్టి నిర్బంధములకు లోబడి యుండవలసినవారే మహారాజులైన మా ప్రభువుగారు సర్వాధికారములగల యజమానుడు తన ఇష్టము వచ్చినవేళ ఇష్టమువచ్చిన చోటికి పో స్వతంత్రుడు తలచిన పోవును. ఏర్పడబోయిన ప్రయాణము మానును ప్రజలముగు మాకు ప్రభ్వాజ్ఞను పాలించుట కంటె ఉత్తమ ధర్మము లేదు. మీ ప్రభుత్వము మీద ప్రతి సామాన్యుడును తిరుగబడుచున్నాడు. ఇష్టము వచ్చినట్లు మాట్లాడుచున్నాడు చూడండి మా ప్రభుత్వము విషయమున మేము నోరెత్తుదుమా? ఒక అధికారినిగాని విమర్శింతుమా? కనుకనే మా దేశమునందు నెమ్మదికలదు మీ దేశమందు అల్లరులు జరుగును మీ దేశపు పత్రికలమీద ఎన్నిసార్లు అభియోగములు వచ్చినవి కదా? మా దేశపుపత్రికలపైన అభియోగము ఒకసారియైన వచ్చినదేమో? మీ పద్ధతి మంచిదా? మా పద్ధతి మంచిదా?

నేను — "చాల బుద్ధిమంతులు మీ పద్ధతియే మంచిది!"

అని వివాదమును సమాప్తిచేసి సాయంత్రము రైలులో ఎక్కి బెజవాడ చేరితిని. నిజాము రాష్ట్రములోని ఈ పెద్ద మనిషియొక్క తర్కము. సంతృప్తి స్వభావము నాకు చ్చెరువు కలిగించినది "ఎట్టి ప్రభుత్వమునకు తగినవారో అట్టి ప్రభుత్వమే వారు లభించును" అను గాంధిగారి వచనము జ్ఞప్తికి వచ్చినది.

(ఒక బాటసారి)

గ్రామ సమాచారములు

ధర్మపాఠశాల స్థాపనము

గద్వాల సంస్థానములో రేపల్లె అను గ్రామము లో అన్ని జాతులవారు, కలిసి మెలసి, విద్య నభ్యసించుటకై ఒక పాఠశాల నియమింప బడినది. ఇందుకు గాను ధనసహాయము కావలసి యున్నది. పై గ్రామము లో ఆది హిందువులకు నీరు త్రాగుటకు యిప్పటి వరకును ఒక బావికూడ లేకుండుట యెంతయో శోచనీయము. రేపల్లె లక్ష్మారెడ్డి కొమారులు శివారెడ్డి అనువారు ఆదిహిందువుల కష్టము తీర్చుటకై ఒక బావి త్రవ్వించిరి. ఆబావి పూర్తిగా ముగియక యేను శేషారు కీర్తి శేషులైరి. కనుక దేశోద్ధారకులారా! మీరు ఈబావి పూర్తి చేయుటకును పాఠశాల నిమిత్తమును సహాయము చేయుదురని నమ్ముచున్నాడను. ఈ గ్రామములో సుమారు నూరుగురు బాలుర బాలికలు కలరు.

ప్రస్తుతము పాఠశాల స్థాపించినారు కాని సాయము లేనందువలన పాఠశాలల యొక్క పనులు, మరియు అవసరముల బాగుగా చక్కపడుటలేదు. కాన అభిమానులు తమశక్తి వంచనలేకుండ ద్రవ్య సహాయము చేయగలరని ప్రార్థించు చున్నాడను, అభిమానులు యీ క్రింది పైవిలాసమునకు పంపగలరు.

ఇట్లు ఆర్. యోగానంద రెడ్డి
రెడ్డి బోర్డింగు, రెసిడెన్సీ
దక్షిణ హైద్రాబాదు.

ఉప్పల

(ప్రత్యేక విలేఖరి)

కాలస్థితి

మృగశిర కార్తి ఆరంభమైనప్పటినుండి మూడు వర్షములు కురిసినవి. ఇంక చెరువులలో కావలసినంత నీరు రాలేదు. కర్షకులు మొక్కజొన్న మున్నగునవి వేయుటకై భూమిని దుక్కి చేయుచున్నారు. వరినారు వేయుటకై ఇంక నీరు కావలెనని ఆతృతతో వానకు చూచుచున్నారు.

అకాలమరణము

అమర్దాదు ౧౦వ తేదిన ఇచ్చటి పాఠశాలకు ఎన్మిది సంవత్సరముల తెలుగు బాలుడు కక్కుడు విరోచనములవల్ల ఆకస్మికముగ మరణించెను. ఈ బాలుడు ౨వ తేదిన పాఠశాలకు వచ్చియుండెను అప్పుడు అతని శరీరము అనారోగ్య స్థితియందున్నట్లు కనబడలేదు. ఈ బాలుని మరణమువల్ల గ్రామమందు గత్తర ఆరంభమైనదని అనుకొన సాగిరిగాని నేటివరకు ఎవరును మరణించలేదు. ఆయుఃకాల పరిమితి ముగిసిన వెంటనే మనుష్యులు మరణించుట సహజమే కాని దానికొక కారణముగూడ భగవంతుడు కల్పించుచుండును, దీని కీమరణమే తార్కాణము.

బిజిగిర్ షరీఫ్

ఈ గ్రామము హుజూరాబాదు తాలూకాలో చేరినది. జన్మకుంట స్టేషనుకు సుమారు రెండు మైళ్ళ దూరమున నున్నది. ఇచ్చట అరిసా మా సాహెబ్ యొక్క దర్గా కలదు. దీనికి యురుసు ప్రతిసంవత్సరము ఘనముగా జరుగుచుండును. మాదక ప్రకారము ఈ సంవత్సరము గత శుక్రవారము నాడు ఉరుసు మహోత్సవముగా జరిగినది. యాత్రికులు చుట్టుపక్కల నుండి విచ్చేసిరి. రైతుబంధు ప్రతిదినము దర్గావద్దనున్నవారిలో రోజుపద్దు అగుచుండెను. ప్రభుత్వాధికారులు కొందరు దయచేసిరి.

ఓరుగల్లు గురునవరాత్రములు

కీ. శే. రామశాస్త్రిగారి జ్ఞాపకార్థముకమలాపురవాస్తవ్యులగు బ్ర. శ్రీ. రాపాక రాధాకృష్ణయ్యగారిచే ఓరుగల్లులోని శ్రీరామలింగేశ్వర ఆలయమునందు వాడుక ప్రకారము జ్యేష్ఠ శు॥ ౧౦॥ గురువారము మొదలు జ్యేష్ఠ బ॥ ౨॥ శుక్రవారము వరకు గురునవరాత్రములు జయప్రదముగా జరుప బడినవి. ఈసందర్భమున ప్రతిదినము అన్నదానము జరిగినది. ఈసత్కార్యమును జయప్రదముగా కొనసాగించుటకు సహాయభూతులైన ఓరుగల్లు పౌరులు ప్రశంసనీయులు.

నల్లగొండ

౧

(స్వకీయ విలేఖరి)

ఉపాధ్యాయ సంఘసభ

అమర్దాదు ౯, ౧౦, ౧౧వ తేదులయందు (బుధ, గురు, శుక్రవారములు) నల్లగొండ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయ సంఘసభ సమావేశమైనది. మౌల్వీ అబ్దుల్ అజీజ ఖాఁసాహెబు గారు అధ్యక్షత వహించిరి. జిల్లాయొక్క పల్లెతావులనుండి వచ్చిన ఉపాధ్యాయులు ఈసభ యందత్యుత్సాహముతో పాల్గొనిరి. స్కౌటు శాఖము వారి అసిస్టెంటుగారు గూడ విచ్చేసిరి. ఉపాధ్యాయుల యుపన్యాసములకు మేరలేకుండెను. విషయములన్నియు దాదాపు చర్విత చర్వణములే. కాని రెండు క్రొత్త తీర్మానములు సభవారిచే ఆమోదింపబడుట శుభావహము. ఒకటి సంచార గ్రంథాలయములు ప్రతి తాలూకాయందు ప్రవేశ పెట్టబడ వలయునని, రెండవది, కనీసము నెలకొకపారియైనను ఉపాధ్యాయులు ఒకచో సమావేశమై పాఠశాలల ప్రస్తుత స్థితి గతులగురించి, వాని భావి పురోభివృద్ధికై మార్గముల గనిపెట్టవలయునని ఈ సమావేశము ప్రతి పది మైళ్ళ దూరముననున్న నొక యూరనగునట్లు, ఆ ప్రాంతముననున్న ఉపాధ్యాయులందరని వార్యముగ రావలయునని గూడ తీర్మానింప బడినది.

మౌల్వీ ఫకీరు మహమ్మదు సా॥ నాజరుగారు మహమ్మదీయ బాలురకుగూడ వారి మతవిద్య (ఏదో యొక గష్తీలో విధింపబడినట్లు) క్రమ పద్ధతిన గఱప వలయునని సూచించిరి. కాని యుపన్యాసములు కార్యరూపము దాల్చినప్పుడు గదామన మబ్బురపడవలసినది! మాటలకు క్రియలకు చాల భేదముండును!!

స్కౌటు బాలుర ఖేలనా వినోదములు ప్రతిదినము ప్రదర్శింప బడుచునే యుండెను. ఈస్కౌటు యుద్యమమందు హిందూ బాలుర తగినంత యుత్సాహముతో బనిచేయు చున్నట్లులేదు. ఉన్నత పాఠశాలా భవనమందు దగిలింపబడిన చిత్ర పటములవలన సోదర మహమ్మదీయ బాలుర అమితోత్సాహముతో నికశీ నభ్యసించినట్లు తోచుచున్నది. హిందూ విద్యార్థుల చేతిపని అతి స్వల్పముగ గానవచ్చును. ఇది యెంతయు లజ్జాకరము. హిందూ బాలురీ కళంకమును దీసివేయుటకై ప్రయత్నింప వలసి యుండును. అప్పుడే వారి పూర్వపు ఔన్నత్యము ప్రపంచమునకు తెలియును. వస్తు ప్రదర్శనమందును, తదితర విషయములందును పాల్గొని, సభను జయప్రదముగ గొనసాగించిన ఉపాధ్యాయులకు యోగ్యతాపత్రము లివ్వబడునని తెలియుచున్నది.

ఖేలనా వినోదములలో గెలుపొందిన బాలురకు బహుమతు లొసంగబడి, సభ ముగింప బడినది.

ఆంధ్రసరస్వతీ నిలయము

౧౧వ అమర్దాదు శుక్రవారమునాడు ఆంధ్ర సరస్వతీ నిలయ సభ్యుల వైపునసిక సభ సమావేశమైనది. శ్రీయుత శ్రీనివాసరెడ్డి హైకోర్టు వకీలుగారధ్యక్షత వహించిరి. ఇటీవల గోలకొండ పత్రికలో ప్రకటింప బడినట్లు, నల్లగొండ, సూర్యాపేట సభలు స్థానిక ప్రభుత్వమువారిచే ఆపబడినప్పుడు హైకోర్టులో చేయబడిన అపీలును, అంగీకరించి, స్థానిక ప్రభుత్వముచే నొసంగబడిన ఉత్తరువు అక్రమమని తీర్మానించిన న్యాయమూర్తులకును, నిలయపక్షమున వాదించిన న్యాయవాదులగు మౌల్వీ మహమ్మదు అసదు బారిష్టరు కాశీనాథరావు వైద్య ఎం. ఏ. ఎల్. ఎల్. బీ. గారికిని కృతజ్ఞత వెల్లడింప బడినది. ఈసందర్భమున నిలయమువారికి అన్ని విధముల సాయపడిన పండిత మాడపాటి హనుమంతరావు హైకోర్టు వకీలుగారికి ప్రత్యేకముగ కృతజ్ఞత వెల్లడించుటకు తీర్మానింపబడినది. ఈతీర్మానపు ప్రతులు పై న్యాయవాది శ్రేయుమునకు, న్యాయమూర్తులకు బంపబడినవి.

సభా సర్వానంతరము, కార్యదర్శియగు పులిజాల వెంకట రంగారావు ఎం. ఎల్, ఎల్. సి హైకోర్టు వకీలుగారు తన్ను కార్యదర్శి పదవినుండి తొలగింప వలసినదని కోరిరి. కావున, రాబోవు సభలో నూతన ఎన్నికలు జరుగునని తోచుచున్నది. ఎన్నికలు కాగానే, వార్షికోత్సవము పట్ల స్థానికులు ఎక్కువ శ్రద్ధవహింతురని నమ్మవలసి యున్నది.

దక్కన్ మానవ సేవాసమితి

సికింద్రాబాదు

దక్కన్ మానవ సేవాసమితి కార్యదర్శి గారగు జేసుమళ్ళ నరసింహము పంతులుగారు మద్దుల విశ్వనాథముగారు కలసి నల్లగుట్టలో ౯—౬—౨౭ ఆదివారమున అరుంధతీయుల స్త్రీలలో నొక భజనను స్థాపించిరి. ఒక చిన్నగృహమును కిరాయకు తీయించి, అందులో ప్రతిదినము భజనజరుపుట కేర్పాటుచేసిరి. భజనగృహమున కెదుట బహిరంగసభను గావించిరి. అందు పెద్దలచేతను, పిన్నలచేతను భజనకీర్తనలను పాడించి, బజారునుండి ప్రసాదమును తెప్పించి సుమారు రెండువందలమందికి పంచిపెట్టించిరి. తరువాత వారు(సమితికార్యదర్శి) సుమారు గంటసేపు యుపన్యాసము గావించిరి. పిమ్మట విశ్వనాథముగారు ముచ్చటించిరి. వివాహములలోను, చావులలోను, త్రాగుడు మానవలయుననియు, త్రాగుడు సాధ్యమైనంతవరకు తగ్గించవలయుననియు, బాలబాలికలను, యువకులను విద్యను చెరపక చేయరాదనియు, పిల్లలను విద్యాభ్యాసము చేయించవలయుననియు మున్నగు సంగతులను ముచ్చటించిరి. సభ ముగిసినతరువాత, బస్తీలో జరుగనున్న పెండ్లికి నరసింహము పంతులుగారు, సభను విచ్చేసినవారిలో ముఖ్యులను తీసుకొని వెళ్లిరి.

అబస్తీ చావడి చింతల బాలరాజు, పిల్లతండ్రియగు ఆబంగ నరసయ్య, పిల్లవాని తండ్రియగు పాతిల ఎల్లయ్య గార్లతో కార్యదర్శిగారు చాలసేపు మాట్లాడిరి. సారాయిగాని, కల్లుగాని, వాడకుండుటకు వారు వాగ్దానము జేసిరి. మాదిగ బాజాకు బదులు మంగలి బాజా నుపయోగించుటకు నొప్పుకొనిరి. కాని మంగలి బాజాను తెచ్చుటకు కాలము లేక పోవుటచేత బాజా లేకుండ పెండ్లి జరుపుటకు నొప్పుకొనిరి. వారి వాగ్దానములను జారీచేయించుటకు నొక చిన్న కమిటీని యచ్చట నియమించి పంతులుగారు యింటికేగిపోయిరి.

గోలకొండ పత్రిక
ప్రభవనామ సంవత్సర జ్యేష్ఠ బ॥
బుధవారము

ఉత్పత్తి: విభజనము

(౨)

గత సంచిక యందు స్థితివిమర్శయును నివేదిక ప్రకటించియుంటిమి. ఇప్పుడు దానిని విమర్శించుటకు ప్రయత్నించెదము.

వ్యవసాయ శాఖవారు పరిశోధన కార్యము చేయుట శ్రేయస్కరమే. అయినను రాష్ట్రమందలి రైతులకు వ్యవసాయ శాఖయొకటి కలదనియు, వారు సేద్యమభివృద్ధి పరచు పద్ధతులు జూపెదరనియు, తెలియదు. శాఖవారి ఫారం సమీపమునందే యున్న రైతులు తమ ప్రాత పద్ధతులపై సేద్యము చేయుచుండుటనే వారి ప్రచారము ఫారముయొక్క కంపౌండులోపలనే యున్నదనుటకు నిదర్శనము. ఇటీవల ప్రచార కార్యదర్శులు జిల్లాకొకరు నియమింపబడినారు కాని రైతులు వారిచే తగు సహాయము పొందుటలేదు. ఎవరో విద్యార్థులు వారి వ్యాసములచేత తమ పేరును చూపుచున్నారు. వారు నూతన పద్ధతులు సూచించిన దాని ప్రకారము సేద్యముచేయు వారు నాటిలో ఒకరున్నారో లేరో చెప్ప జాలము. ప్రచార కార్యదర్శులు గ్రామములందు పర్యటనము చేసి రైతులకు బోధించుట అవసరము. నూతన వ్యవసాయ పనిముట్లు ఉచితము కొన్నాళ్ళిచ్చి వానిని ఉపయోగించుటకు ప్రోత్సహించవలయును. ఉర్దూలో ప్రకటింపబడుచున్న "రెహబరె జిరాయత్" పత్రిక ఆంధ్ర, మహారాష్ట్ర భాషలయందుకూడ ప్రకటింపవలయును. అప్పుడప్పుడు వెలువడు కరపత్రముల ప్రకటించి గ్రామవాసులకు ఉచితముగా పంచవలెను. ప్రస్తుతము కొన్ని నీమార్గములవలంబించిన రైతులకు కొంత మేలుకలుగును. ఇదియుగాక వ్యవసాయ కళాశాల స్థాపించుట ముఖ్యము. ఇచట కళాశాల లేనందున బాలకులు, ఇతర రాష్ట్రములకు పోయి ఆ శాస్త్రమునభ్యసింపవలసియున్నది. ఉన్నత విద్య పఠించిన వారికొరకు రాజధానియందొక కళాశాలయును, కనీసము జిల్లాకొక పాఠశాలయును స్థాపించినచో ఇంతవరకు మన విద్యార్థులయందు ప్రబలుచున్న నిరుద్యోగము నశింపగలదు.

ప్రభుత్వమువారు సహాయము చేయుచున్నప్పటికి యున్నను ప్రజలు సహకార సంఘముల వలన తగు లాభము పొందుట లేదు. సాహుకారుల తియ్యని మాటలకు లోబడి వారి వలలో జిక్కుచున్నారు. సాహుకారుల వద్ద ఋణము గైకొని మిక్కిలి బాధపడిన వారనేకులు. ప్రజలు అభివృద్ధి జెంద వలయునన్న సహకార సంఘములు స్థాపించుకొనవలయును వారు బాగుపడుటకు దీనికన్న వేరొక మార్గము లేదు.

రాజధానియందు పరిశ్రమల పాఠశాలలు గలవు. వానియందు విద్యార్థులకు నేత, వడ్రంగము, కార్చొప్పు పని మొదలగు గృహపరిశ్రమలు నేర్పుచున్నారు. ప్రాథమిక విద్య కూడ గఱపబడుచున్నది. టంకసాలయందు మిషనుల పని నేర్పబడుచున్నది. ప్రస్తుతము ప్రజలయందు నిరుద్యోగము నాపుటకు ఈ పాఠశాలలెన్ని స్థాపింపబడినను తక్కువయే. కనీసము జిల్లాకొక పాఠశాల స్థాపించినచో విద్యార్థులు లాభము పొందగలుగుదురు.

మన రాష్ట్రమందింకను రోడ్లులేని లోపము తీరలేదు. పెక్కు ప్రదేశములందు రోడ్ల నిర్మాణము కావలసియున్నవి. రోడ్లున్నచో మోటారు సర్వీసు వలన ప్రయాణ సౌకర్యములు కలుగునుగదా!

రైల్వేవారు మంచి లాభము పొందుచున్నను ఇంతవరకు రైల్వే చార్జీలు తగ్గించలేదు. ఇతర రాష్ట్రములందు తగ్గింపబడినవి. ప్రభుత్వమువారీ విషయమై జోక్యము గలిగించుకొనుట లేదు. మూడవ తరగతి ప్రయాణీకులకు తగు సౌకర్యములు లేవు. పట్టణముల స్టేషనులయందు స్త్రీలు పురుషులు పోవు ద్వారము గుండనే పోవలయును. హైదరాబాదునందు ప్రత్యేకవసతి యున్నను ఆ ద్వారము తెరచుటలేదు. కనుక స్త్రీలు స్టేషను వెలుపలికి పోవుటకు పెద్ద స్టేషనులయందు ప్రత్యేక ద్వారములుంచవలయును.

పశు చికిత్సాశాలలు రాజధానియందే గాక జిల్లాలయందు కూడ నక్కడక్కడ గన్పట్టుచున్నవి. అయినను నీచికిత్సాలయములు కలవని ప్రజలకు తెలియదు. వారు తమ ప్రాత పద్ధతులవలననే పశువ్యాధుల కుదుర్చుకొనుచున్నారు. కుదురనిచో నదృష్టము చేతులు పెట్టుకొని దుఃఖించుచున్నారు. "పశువ్యాధులను" ఉర్దూలో నొక పాత్రము గలదు, అది తెలుగు, మహారాష్ట్ర భాషలలో ప్రకటించి రైతులకిచ్చిన వారుపయోగించుకొనెదరు. పశువ్యాధులవలనే రైతులు యెంత నష్టపడుచున్నారో నివేదికలవలననే తెల్లమగుచున్నది. అట్టి యెడ యీ శాఖవారేమియు జేయక యూరకుండుట మాత్రము దేశమునకు నష్టదాయకము.

తపాల కచ్చేరీలు గత వత్సరముకన్న తగ్గించుటకేమి కారణమో తెలియకున్నది. ఇతర దేశములయందు పల్లెటూళ్ళయందు కూడ తపాలాఫీసులుండగ ఇచట నూరు మైళ్ల వైశాల్యమునకొకటి యుండుటచే ప్రజలకెంత ఇబ్బందికలుగుచున్నదో వేరుగా చెప్పవలయునా? ప్రతి సబాఫీసు క్రింద నూరు గ్రామములైనను ఉండును. ఉత్తరములు పంచువాడు (ఖుతూతు రసాన్) సుమారు ఏబది యూళ్లైనను తిరుగవలయును. అట్టియెడ పత్రికలే కాని ఉత్తరములే కాని సబాఫీసుకు చేరిన పిదప పది రోజులకు ముట్టుచున్నవి. ఈ పది రోజులకయినను సరిగా ఉత్తరములు అందచేయబడును. ఇతరములు ఖుతూత్ రసాను దయా ధర్మముపై నాధారపడి యున్నవి. కొందరు ఖుతూత్ రసానులు పత్రికలను ఆయా గ్రామములకు పోయి ఇవ్వలేక నెలకొకసారి అందజేయుదురు. లేకున్న గ్రామములో లేడనియో, మరియేమో పత్రికపై వ్రాసి కార్యాలయమునకు పంపుదురు. పత్రికాధిపతులు అధికారులకు రిపోర్టు చేయగా వారినుండి ఆరు నెలలకయినను తగు జవాబు వచ్చుట దుర్లభము. ఈ శాఖవారి యేర్పాట్లీరీతి యుండ పత్రికలభివృద్ధి జెందుటయెట్లు? కనుక ఈ శాఖాధ్యక్షులు తగు కట్టుదిట్టములు చేసి ప్రజలకు సౌకర్యము గూర్చవలయును. మనుజుని జీవితావసరములలో తపాలయొకటి. అట్టి యెడ తపాల కచ్చేరీల సంఖ్య వృద్ధిపరచవలయును. ప్రతి గ్రామములకు ఖుతూత్ రసాను ప్రతి మూడు రోజుల కొకసారి పోవలయును. ఈ రీతి అతడు దర్శించని గ్రామము నుండి గూడదు. దీనివలన ఆదాయము కూడ హెచ్చును. ప్రజలకు సకాలమునకు ఉత్తరములందును. దేవిం గ్లు శాఖవారలచే వారు లాభము పొందగలుగుదురు.

మాధ్యమిక పరీక్షా ఫలితములు.

సన్ ౧౩౪౬ ఫ.

---

౭ ౯ ౧౦ ౧౧ ౧౩ ౧౫ ౧౬ ౨౧ ౨౩ ౨౯
౩౦ [illegible] ౩౨ ౩౪ ౩౬ ౩౮ ౪౪ ౪౫ ౪౬ ౪౭
౪౮ ౪౯ ౫౮ ౬౮ ౭౦ ౭౧ ౭౪ ౭౭ ౮౧ ౮౩
౮౬ ౮౮ ౯౩ ౯౪ ౯౫ ౯౮ ౯౯ ౧౦౦ ౧౦౫
౧౧౪ ౧౧౫ ౧౧౮ ౧౧౯ ౧౨౦ ౧౨౨ ౧౨౮
౧౩౨ ౧౩౩ ౧౩౪ ౧౩౫ ౧౩౭ ౧౩౯ ౧౪౫ ౧౪౬
౧౪౭ ౧౪౮ ౧౪౯ ౧౫౧ ౧౫౫ ౧౫౯ ౧౬౩
౧౭౮ ౧౭౯ ౧౮౦ ౧౮౧ ౧౮౨ ౧౮౪ ౧౮౭
౧౮౯ ౧౯౧ ౧౯౩ ౨౧౦ ౨౧౧ ౨౧౨ ౨౧౩
౨౧౫ ౨౧౬ ౨౧౭ ౨౧౮ ౨౧౯ ౨౨౦
౨౨౧ ౨౨౫ ౨౨౮ ౨౩౧ ౨౩౨ ౨౩౩ ౨౩౫
౨౩౭ ౨౩౯ ౨౪౦ ౨౪౧ ౨౪౨ ౨౪౪ ౨౪౬
౨౪౭ ౨౪౯ ౨౫౨ ౨౫౪ ౨౫౫ ౨౫౬
[illegible] ౨౬౨ ౨౬౩ ౨౬౪ ౨౬౭ ౨౬౯
౨౭౧ ౨౭౨ ౨౭౩ ౨౭౪ ౨౭౫ ౨౭౬ ౨౮౨
౨౯౮ ౩౦౭ ౩౦౯ ౩౧౦ ౩౧౧ ౩౧౬ ౩౧౮ ౩౨౨
౩౨౭ ౩౩౮ ౩౪౦ ౩౪౨ ౩౪౩ ౩౪౬ ౩౪౮ ౩౫౧
౩౫౨ ౩౫౭ ౩౫౮ ౩౬౧ ౩౬౪ ౩౬౬ ౩౬౯
౩౮౦ ౩౮౩ ౩౮౮ ౩౮౯ ౩౯౦ ౩౯౧ ౩౯౨ ౩౯౭
౩౯౮ ౩౯౯ ౪౦౧ ౪౦౬ ౪౧౪ ౪౧౫ ౪౨౬
౪౨౭ ౪౩౪ ౪౪౬ ౪౪౯ ౪౫౦ ౪౫౪ ౪౫౭
౪౫౮ ౪౫౯ ౪౬౨ ౪౭౦ ౪౭౧ ౪౭౪ ౪౭౫
౪౭౬ ౪౭౭ ౪౮౦ ౪౮౪ ౪౮౫ ౪౮౬ ౪౮౭
౪౮౮ ౪౯౧ ౪౯౨ ౪౯౮ ౫౦౧ ౫౦౨ ౫౦౩
౫౦౫ ౫౦౬ ౫౨౪ ౫౨౫ ౫౨౬ ౫౨౭ ౫౩౩
౫౩౬ ౫౩౭ ౫౩౮ ౫౪౬ ౫౪౯ ౫౫౪ ౫౫౯
౫౬౦ ౫౬౧ ౫౬౨ ౫౬౭ ౫౬౮ ౫౬౯ ౫౭౦
౫౭౧ ౫౭౩ ౫౭౪ ౫౭౫ ౫౭౬ ౫౭౭ ౫౭౯
౫౮౦ ౫౮౨ ౫౮౪ ౫౮౮ ౫౮౯ ౫౯౩ ౫౯౪
౫౯౬ ౫౯౭ ౫౯౮ ౫౯౯ ౬౦౧ ౬౦౯ ౬౧౦
౬౧౨ ౬౧౩ ౬౧౭ ౬౨౦ ౬౨౧ ౬౨౪ ౬౨౫
౬౨౬ ౬౨౮ ౬౨౯ ౬౩౦ ౬౩౧ ౬౩౨ ౬౩౪
౬౩౯ ౬౪౦ ౬౪౬ ౬౫౨ ౬౫౩ ౬౫౪ ౬౫౫
౬౫౬ ౬౫౯ ౬౬౧ ౬౬౨ ౬౬౩ ౬౬౮
౬౬౯ ౬౭౦ ౬౭౧ ౬౭౨ ౬౭౩ ౬౭౫ ౬౭౬
౬౭౮ ౬౮౯ ౬౯౦ ౬౯౧ ౬౯౪ ౬౯౫ ౬౯౭
౬౯౮ ౭౦౬ ౭౦౭ ౭౧౧ ౭౧౬ ౭౧౮ ౭౧౯
౭౨౨ ౭౨౫ ౭౨౭ ౭౨౮ ౭౩౧ ౭౩౨ ౭౩౫
౭౩౭ ౭౩౯ ౭౪౩ ౭౪౬ ౭౪౭ ౭౪౮ ౭౪౯ ౭౫౦
౭౫౧ ౭౫౩ ౭౫౫ ౭౬౧ ౭౬౩ ౭౬౬ ౭౭౭ ౭౭౮
౭౮౧ ౭౮౩ ౭౮౪ ౭౮౬ ౭౮౭ ౭౮౮ ౭౯౫
౮౦౪ ౮౦౫ ౮౦౬ ౮౧౬ ౮౨౧ ౮౨౨ ౮౨౩
౮౨౪ ౮౨౫ ౮౨౬ ౮౨౭ ౮౨౯ ౮౩౨
౮౩౪ ౮౩౫ ౮౩౬ ౮౩౭ ౮౩౮ ౮౩౯ ౮౪౬
౮౪౯ ౮౫౧ ౮౫౨ ౮౫౪ ౮౫౯ ౮౬౦ ౮౬౧
౮౬౮ ౮౬౯ ౮౭౧ ౮౭౨ ౮౭౩ ౮౭౪ ౮౭౬
[illegible] ౮౭౮ ౮౭౯ ౮౮౦ ౮౮౨ ౮౮౪ ౮౮౫
౮౮౬ ౮౮౭ ౮౮౮ ౮౯౧ ౮౯౨ ౮౯౪
౮౯౫ [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]

౧౦౦౨ ౧౦౦౩ ౧౦౦౫ ౧౦౧౨ ౧౦౧౩
౧౦౨౩ ౧౦౨౫ ౧౦౨౬ ౧౦౩౦ ౧౦౩౩
౧౦౩౫ ౧౦౩౮ ౧౦౩౯ ౧౦౪౦ ౧౦౪౧
౧౦౪౨ ౧౦౪౩ ౧౦౪౫ ౧౦౪౯ ౧౦౫౧
౧౦౫౨ ౧౦౫౪ ౧౦౫౯ ౧౦౬౦ ౧౦౬౧
౧౦౬౨ ౧౦౬౩ ౧౦౬౪ ౧౦౬౫ ౧౦౭౨
౧౦౭౮ ౧౦౮౬ ౧౦౮౯ ౧౦౯౧ ౧౦౯౨
౧౦౯౭ ౧౧౦౦ ౧౧౦౨ ౧౧౦౩ ౧౧౦౪
౧౧౦౫ ౧౧౦౬ ౧౧౦౯ ౧౧౧౧ ౧౧౧౭
౧౧౧౮ ౧౧౨౨ ౧౧౨౩ ౧౧౨౭
౧౧౨౯ ౧౧౩౨ ౧౧౩౩ ౧౧౩౪ ౧౧౩౬
౧౧౩౮ ౧౧౩౯ ౧౧౪౫ ౧౧౪౬ ౧౧౪౮
౧౧౫౦ ౧౧౫౧ ౧౧౫౩ ౧౧౫౪ ౧౧౫౭
౧౧౫౯ ౧౧౬౧ ౧౧౬౩ ౧౧౬౪
౧౧౬౬ ౧౧౭౦ ౧౧౭౨ ౧౧౭౫ ౧౧౮౬
౧౧౮౭ ౧౧౮౮ ౧౧౯౪ ౧౧౯౫
౧౨౦౬ ౧౨౦౭ ౧౨౦౮ ౧౨౦౯
౧౨౧౦ ౧౨౧౩ ౧౨౧౫ ౧౨౧౯
౧౨౨౩ ౧౨౨౭ ౧౨౩౧ ౧౨౩౫
౧౨౩౬ ౧౨౪౪ ౧౨౪౭ ౧౨౫౦
౧౨౫౩ ౧౨౫౫ ౧౨౫౭ ౧౨౬౭
౧౨౮౦ ౧౨౮౭ ౧౨౮౮ ౧౨౮౯
౧౨౯౦ ౧౨౯౧ ౧౨౯౨ ౧౨౯౩
౧౨౯౯ ౧౩౦౦ ౧౩౦౨ ౧౩౦౩ ౧౩౦౪
1305 1307 1311 1312 1313 1315
1316 1319 1320 1321 1322 1323
1324 1325 1326 1331 1333 1340
1341 1342 1345 1346 1347 1349
1350 1352 1353 1355 1356 1358
1360 1363 1364 1365 1366 1367
1368 1369 1371 1372 1373 1375
7376 1378 1380 1382 1385 1386
1388 1389 1391 1392 1393 1398
1405 1407 1408 1410 1422 1424
1425 1426 1427 1440 1441 1442
1444 1447 1450 1451 1452 1454
1455 1456 1463 1465 1772 1473
1475 1477 1480 1482 1483 1487
1492 1494 1495 1497 1500 1502
1503 1505 1506 1508 1514 1155
1517 1518 1519 1521 1522 1527
1541 1547 1550 1551 1553 1554
1557 1557 1559 1562 1565 1566
1568 1571 1572 1575 1606 1607
1611 1623 1632 1633 1655 1656

1672 1674 1682 1683 1684 1685 1687 1688
1689 1690 1694 1696 1697 1698 1700 1702
1703 1704 1706 1707 1708 1711 1712 1714
1715 1716 1717 1719 1720 1721 1727 1730
1731 1733 1734 1736 1737 1738 1739 1740
1742 1743 1747 1749 1750 1751 1752 1754
1755 1757 1759 1762 1763 1765 1767 1768
1773 1775 1776 1777 1778 1781 1782 1783
1784 1786 1787 1790 1795 1799 1800 1802
1803 1806 1808 1810 1811 1812 1813 1814
1815 1816 1818 1821 1822 1823 1825 1826
1827 1831 1832 1835 1836 1839 1845 1846
1847 1848 1849 1850 1855 1856 1857 1860
1862 1864 1865 1868 1869 1871 1872 1874 1875
1876 1877 1878 1879 1881 1884 1886 1887
1891 1892 1893 1897 1899 1904 1906
1909 1910 1911 1913 1914 1915 1918
1919 1921 1922 1924 1926 1928 1929
1934 1940 1941 1942 1943 1944 1945
1946 1947 1949 1951 1953 1954 1956
1958 1959 1961 1962 1963 1968 1971
1973 1974 1975 1976 1978 1981 1985
1986 1988 1989 1990 1992 1993 1994
2000 2001 2002 2003 2004 2006 2013
2015 2026 2027 2032 2036 2038 2040
2041 2047 2049 2052 2053 2058 2060
2065 2067 2068 2069 2070 2071 2072
2073 2074 2075 2077 2078 2079 2080
2081 2082 2083 2085 2088 2089 2090
2091 2092 2095 2096 2097 2098 2099
2101 2102 2103
2106 2108 2109 2110 2112 2114 2114 2115
2116 2117 2118 2119 2120 2121 2122 2123
2124 2126 2127 2128 2129 2130 2132 2134
2138 2143 2146 2148 2152 2153 2158 2159
2160 2162 2168 2171 2162 2176 2177 2178
2179 2180 2181 2182 2184 2186 2187 2188
2189 2192 2193 2195 2197 2198 2199 2200
2201 2202 2205 2206 2209 2211 2213 2214
2215 2216 2217 2201 2222 2223 2224 2225
2226 2230 2232 2236 2239 2242 2244 2249
2256 2259 2263 2271 2284 2285 1277 2592
2293 2297 2307
2308 2309 2311 2314 2315 2326
2327 2328 2329 2330 2335 2338 2339
2350 2352 2353 2354 2355 2359 2364
2365 2366 2367 2369 2375 2376 2
392 2393 2394 2394 2397 2398 2399
2403 2406 2407 2408 2411 2416 2418
2424 2432 2435
2453 2454 2455 2457 2458
2459 2461 2463 2464 2465 2467 2470
2472 2473 2475 2476 2480 2485 2495
2513 2515 2518 2529 2536 2537 2540
2542 2544 2550 2562 2569 2570
2571 2576 2578 2593 2596 2600
2609 2616 2618 2620 2632 2633 2637

2648 2666 2672 2683 2686 2687
2695 2697 2701 2706 2707 2711
2713 2716 2728 2733 2737 2738
2739 2741 2746 2749 2751 2753
2762 2764 2777 2778 2784 2802
2807 2809 2810 2811 2812 2813
2814 2815 2820 2821 2829 2840
2845 2850 2852 2853 2854 2869
2870 2880 2883 2891 2902 2912
2920 2931 2938 2951 2952
2953 2959 2964 2967 2978 2979
2982 2989 2990 2994 3004 3012 3014
3018 3026 3027 3047
3049 3051 3054 3062 3068 3069
3074 3084 3081 3084 3085 3086 3087
3090 3092 3094 3096 3100 3101 3104
3109 3110 3112 3118 3119 3125 3127
3131 3134 3136 3141 3142 3145 3147
3149 3153 3154 3155 3165 3169 3170
3180 3183 3184 3185 3186 3190 3197
3200 3205 3207 3212 3215 3216
3288 3289 3520 3229 3225 3226 3228
3232 3235 3236 3240 3241 3248
3352 3253 3263 3265 3269 3298 3297
3304 3318 3320 3331 3332 3343 3347
3349 3352 3354 3357 3358 3371 3366
3388 3391 3393 3405 3412 3413 3423
3427 3428 3429 3430 3432 3434 3441
3444 3445 3449 3450 3453 3464 3465
3472 3478 3481 3482 9496 4502 3508
3511 3512 3519 3520
3522 3527 3528 3530 3531 3532
3534 3435 3537 3552 3555 3556
3557 3561 3562 3571 3574 3575
3576 3577 3583 3484 3485 3491
3592 35 3 3596 3597 3598 3600 3611
3616 3619 3620 3623 3635 3639
3645 3648 3651 3658 3662 3663
3665 3666 3667 3674 3684 3694
3700 3701 3702 3703 3704 3706
3725 3729 3730 3739 3742 3757
3767 3772 3782 3786 3787
3790 3792 3795 3797 3798 3800
3801 3805 3807 3809 3810 3812
3817 3818 3819 3821 3829 3840
3848 3878 3885 3918 3947 3959
4021

ఉస్మానియా బి. ఏ. పరీక్ష

రెండవ తరగతి

3 5 16 17 22 25 (పతకము-షేలు) 26 (షేలు) 27 31 72 75 79 82 86 130.

మూడవతరగతి

2 6 9 12 14 15 23 28 29 30. 37 39 45 46 47 48 52 (పతిషేలు) 53 54 60 66 70 (పతిషేలు) 78 83 100 110 129 131 135

ఆప్షనల్సు

1 (మతము) 4 (మ) 8 (మ 13 (మ) 36 (మ) 42 (మ) 76 (మ) 80 (మ) 85 (మ)

మతము

7 10 11 33 34 35 40 41 43 44 63 64 67 68 73 74 81 96 124 125 126 128 136.

నీతి

18 50 51 61 77.

ఇంగ్లీషు

91 113 116 117 119 120 121 123.

115 విచారణ యందున్నవారు

శ్రీ సరళాదేవి చౌధురాణి బి. ఏ. గారు

గడచిన శనివారము రాత్రి మేలులో ఈవిదుషీమణి కలకత్తా వెళ్లినది. స్టేషనువద్ద న్యాయమూర్తి కేశవరావుగారును రామచంద్ర నాయకు బారిష్టరుగారును తదితర ప్రముఖులును ఈమెను వీడు కొల్పిరి.

పైని తెల్పిన సోమవారమునందు సంఘ సంస్కరణ మహాసభా ధ్యక్షత నెరవేర్చిన తరువాత దేవిగారు మంగళవారము నాడు వివేక వర్ధనియందు గృహిణీ ధర్మములు అను విషయమునుగూర్చి ఉపన్యసించిరి. బుధవారము సాయంత్రము ౫ గంటలకు చుడీబజారులోని హిందూబాలికా పాఠశాలలో స్త్రీల కుపన్యాసము సల్పిరి. గురువారము ఉదయమున (౮) గంటలకు శ్రీనివాస శర్మ బి ఏ బారిష్టరు గారింట ఫలాహారపు విందు జరిగినది. శుక్రవారమునాడు మధ్యాహ్నము బారిష్టరు రామచంద్ర నాయకుగారియింట భోజనపు విందు జరిగినది. శనివారము సాయంత్రము రాయవిశ్వేశ్వరనాథు బి. ఏ. ఎల్ ఎల్ బి గారి భవనమున ఫలహారపు విందు చేయబడెను. ఈవిధముగా దేవిగారి రాక హైదరాబాదునకు కొంత యుత్సాహమును కలిగించెను.

హైదరాబాదు దేవిగారిని పిడ్డో లివ్వ నవాబు ప్రభుత్వముయొక్క అర్థిక సభ్యులగు నవాబ్ హైదర్ నవాజ్ జంగ్ బహద్దరుగారు కూడ దయచేసి శ్రీమతిగారితో సంభాషించిరట. సంఘ సంస్కరణ మహాసభలో అంగీకరింపబడిన కొన్ని తీర్మానములను గూర్చి నవాబు సాహెబు గారికి సంగతులు భిన్నముగా తెలిసినందున వానిని విశదముగ దేవిగారి వద్దనే సమాధానము చేసికొనిరట. ఈయుదారుడు నవాబు సాహేబుగారి హృదయ విశాలత్వమును, వినయ సౌజన్యమును ప్రకటించుచున్నది.

స్థానిక వృత్తాంతములు

రెసిడెంటుగారు

గౌరవ నీయులగు రెసిడెంటుగారు జూలై నెల ౧౯వ తేది సిమ్లాకు వెళ్లెదురు. జూలై నెల ౧౮ తేది తిరిగి హైదరాబాదు చేరుదురు. రెసిడెంటుగారి కార్యదర్శిగారు కూడ అదే తేదిన బయలు దేరుదురు.

బాలికను ఎత్తుకొనిపోవుట

ఉస్మాను షాహీ యందు మల్లయ్య భార్యయగు నర్సమ్మ మంగమ్మ అను ౧౨ సంవత్సరముల బాలికను నెత్తుకొని పోయెనని నేరము మోపబడినది. బాలికకు తలితండ్రులు లేరట. పోషకులు నర్సమ్మకొమారునితో వివాహము చేయుటకు సమ్మతించ లేదట. పెండ్లి పిల్లను జేయు లాంఛనము జరిగినరోజు నర్సమ్మ వచ్చి ఆబాలికను వస్త్రములుగొని యిచ్చెదనని తీసుకపోయెనట.

పత్తిపైరు

ఈరాష్ట్రమున ఈ సంవత్సరము ౫౩౯౩౦౬ ఎకరములు సేద్యమయినవి. గతవత్సరము ౫౭౫౬౪ ఎకరములు సేద్యమైనవి. అనగా ఈవత్సరము నూటికి ౩౬. ౮ ఎకరములు తగ్గినవి. ఫలితము ౧౫౩౨ ౨౮ టన్నులు. [ప్రతి టన్నుకు ౫౦ మణుగులు]

గత వత్సరముకన్న నూటికి ౫౮. ౯౩ తగ్గిపోయినది వర్షము సకాలమున కురియనందున పంటతగ్గినది

గోధుమ పైరు

ఈ సంవత్సరము ౯౫౯౯౦౯౮ ఎకరములు సేద్యమయినవి. గత సంవత్సరము కన్న నూటికి ౧౬౩౦౫౭ ఎకరములు హెచ్చినవి, ఫలితము ౬౩౬౩౮ టన్నులు. నూటికి ౧౮౩౬ టన్నులు పంట తగ్గినది. దీనికి కారణము వర్షము లేకుండుటయని తెలుపబడినది.

పనివాండ్ర సంఖ్య

నల్లగొండ, రాయచూరు జిల్లాల తూము నివారణము పనులయందు సగటున ౫౯౯౯ కూలివాండ్రు పని చేయు చున్నారు

వేడిమి

నిన్న ఉష్ణతామాపకము మూడు గంటలవేళ ౯౮ డిగ్రీలుండెను

కాలమాన నివేదిక

జూను నెల ౧౧వ తేది కంతమగు వారమునను రాయచూరు, బీదరు జిల్లాలు తప్ప రాష్ట్రమంతటను వర్షము కురిసినది. సగటున ౧. ౨౮ ఇంచులు.

వ్యవసాయకులు భూములు తయారు చేయుచున్నారు. కొన్ని ప్రదేశములందు విత్తనములు విత్తుచున్నారు

ఔరంగాబాదు, పర్భణీ, నాందేడు ఆదిగా గల మరాఠవాడ జిల్లాలయందు ఔరంగాబాదు, నాందేడు, రాయచూరునందును మేత కలవు. పశువ్యాధి నాందేడు, బీదరు, మహబూబునగరు, వరంగల్లు, అదిలాబాదు, కరీంనగరు జిల్లాలయందును గలదు. జిల్లాలయందు గోధుమలు, బియ్యము, జొన్నలు, రూపాయికి ౮, ౯, సేర్లు వంతున అమ్ముచున్నారు. హైదరాబాదునందు బియ్యము, జొన్నలు ౫, ౯, అమ్ముచున్నారు.

జాతీయ పతాకము

వసంతకుమార మజుందారు గారి ప్రసంగము

జెండాను గూర్చిన విషయము పురాతన కాలమునుండియు చెప్పబడుచున్నది. ఋగ్వేదములో దీనిమాట కలదు. మహాభారతమునందును విష్ణుపురాణమునందును వాయు పురాణమునందును యితరపురాణములందును ఉన్నట్లు తెలిసికొనుచున్నాము. బైబిలునందు కూడా జెండాలమాట యున్నది. అప్పటి కాలమువరకు జెండా, పతాకము మున్నగునవి మతసంబంధముగా నున్నవి. ధ్వజము అనునది లేకుండ హిందువుల మతకార్యములు జరుగుట అరుదు. అపూర్వపురోజులలో వ్యక్తి ధ్వజమనే జెండా యుండేది. ప్రతిమనుజుడును, మతబోధకుడును వారివారి పతాకముల నుపయోగించుకొనుచుండేవారు. అర్జునుడు కపిధ్వజమును ఉపయోగించెను. కొందరు గరుడధ్వజములు యితరధ్వజములను ఉపయోగించిరి. అప్పటినుండి మతసంస్కరణ కర్తలు మొదలైనవారు వారివారి పతాకములను పెట్టుకొనిరి. అందులో భేదములుండుచుండెవి. మతకార్యములందు తెల్ల ధ్వజములు వాడేవారు. ఆరోజులలో ఆజెండా సత్వగుణమైనది. తెలుపు సత్త్వమును తెలుపును. బుద్ధుడు తెలుపు జెండాను ఉపయోగించెను. ఆజెండామీద ఆకృతియును తెలుపు మధ్యను ఎఱుపు చిహ్నముండేది. అది తామరపువ్వు, కమలము తెలుపునకర్థము స్వచ్ఛత, నిర్మలత్వము తెలియజేయును. త్యాగమును తెలియజేయునది ఎఱుపు, జెండామీది కమలము హృదయకమలమును బోలియుండును.

పదంపడి శూరత్వపుపనులందు సైన్యవ్యవహారములందును ఈ జండా ఉపయోగపడేది. అప్పుడుకూడ వ్యక్తులకు జెండాలుండెవి, దేశమును జయించుట ఉద్దేశము పతాకములందు తెలుపబడెను. ఈజిప్టు రాజుల పేరుగల జెండాలనుకూడ నుపయోగించిరి. సామాన్యముగా జంతువులను బల్లులు వాడుచుండిరి. నాగ ... గుర్తులుగా నుంచుకొనిరి. విష్ణుచక్రముల, ... మున్నగువానిని జెండాలుగా నుపయోగించిరి. అశోకమహారాజునకు పసుపుపచ్చని జెండా దానిమీద ఆకుపచ్చని సింహము ఉండెను. పసుపునకర్థము ... ఆకుపచ్చనిదాని అర్థము అధికకాలముండుట సామర్థ్యము. కాబట్టి పతాకములు విద్యాప్రబోధమునకు తరుచుగా నుపయోగించుచుండేవారు. ... లేని విద్యార్థులు పతాకమువల్ల కలిగెడిది తక్కువనుకొనరాదు అని యునైటెడ్ స్టేట్సు ప్రెసిడెంటు హేలీగారు చెప్పిరి. ఇట్టిప్రయత్నము ఎందుకు జరిగెననగా జెండా యొక్క ప్రతిష్ఠను పవిత్రతను గాపాడుటకు ... మనస్సున నాటునట్లు చేయుటకు ఈ విషయములో జెండాయొక్క ప్రతిష్ఠయే గాకుండ ప్రజలస్వేచ్ఛను కాపాడుటకుగూడ యిదసంఖ్య. వివిధపరిస్థితుల ననుసరించి వివిధ అర్థములను ఎప్పుడును ... లిచ్చుచుండును. ఇంగ్లండునందే యూనియన్ జాక్ గుంగు ... మార్పుల నొందెను—స్కాట్లండు, ... ల్సు కలిసియుండక మునుపు ... యిప్పటికి, అరము స్కాట్లాండు ఐర్లండు, వేల్సు, కెనడా, ఆస్ట్రేలియా ఆఫ్రికా మున్నగువాని రాజ్యముల సంఘీభావ బలమును తెలియ చేయును. అనగా బ్రిటిష్‌వారి సంపూర్ణబలము అందు గుర్తింపబడెను. అమెరికా వారి పతాకమునందు గల రాజ్యముల చిహ్నము గల భాగములను ... చిన్న రాజ్యములకు గల నక్షత్రములను ... కలుపబడుచు గుర్తింపబడెను. కాబట్టి జాతీయ భావము ననుసరించి ... జెండాలుండును.

భారతదేశము పరాధీనతయందును దాసీనత్వమునందును మునిగియుండుటచేత పతాకము ఉద్దేశము మారిపోయినది. జాతీయోద్యమము ఉద్దేశము బయల్దేరగానే జాతీయపతాకమునకు ప్రసక్తి కలిగినది. మొట్టమొదట దాదాభాయి నౌరోజీ భారతదేశముయొక్క స్థానము స్వరాజ్యము అని కేక వేయుటతోనే జాతీయ పతాకము బయలుదేరినది. 1906 సం॥ బొంబాయిలో ఆయన జాతీయపతాకమునుఎత్తెను. అప్పటినుండియు పతాక మెట్లుండవలెనని, ఏరంగు, ఏడిజైను ఉండవలెనని చర్చయు ప్రబోధము ప్రారంభమయ్యెను. విస్తారచర్చ జరిగిన పిదప ప్రస్తుతమున్న రీతిని ఎరుపు, ఆకుపచ్చ, తెలుపులతో రాట్నముయొక్క చిహ్నముతో పతాకము మహాత్మాగాంధీగారు పెట్టిరి. కాంగ్రెసువారు ఆపతాకముయొక్క రంగు ... సమ్మతించిరో లేదో నాకు తెలియదు. భారతదేశ ప్రజలుమాత్రము అంగీకరించిరి. మన త్రివర్ణపతాకము నందు ఏకమతోద్దేశము కలదు: ఎఱుపు హిందువులకును, ఆకుపచ్చ మహమ్మదీయులకును, తెలుపుతక్కిన మతములవారికిని వర్తించును. భారతనాగరికతను సూచించును రాట్నచిహ్నము ప్రపంచమున కంతలో ... శక్తి స్వసహాయము స్వయంనిర్ణయము ఆత్మతృప్తి అర్థ మిచ్చును. ప్రపంచములోని నాగరికత ఎట్లున్నదనగా ఒకజాతి రెండవదానికి ఎక్స్‌ప్లాయిట్ చేయుట. తన అధికారమును పెంపుజేసికొని అహంభావమునకు ఒకజాతి మరియొకజాతి గొంతుగోయు పని తొందరలో నున్నారు. ప్రపంచ నాగరికత యిట్టి సందిగ్ధస్థితిలో నుండ యీ ప్రస్తుత ఉద్యమము నా పెట్టి మహా దాదర్శముల ప్రకటింపజేసెను.

హిందూదేశమునకు బ్రిటిషువారు వచ్చినప్పటినుండియు తమ యూనియన్ జాక్ జెండా వెనుక నున్న విద్యను మనవారికి నిర్వ నమునకట్టెను. వారి అధికారము వారిబలము మున్నగువాని గొప్పతనము మన మనస్సునకు ఎక్కించుటకు యీవిద్య. దానిని పెట్టుటకు వారెన్ని ప్రయత్నములైనను జేసిరి. వారి రాజకీయ తత్వ మోహములో పడిపోయి మన సాంప్రదాయములు మన చదువులు మన పూర్వచరిత్ర నాగరికత అన్నియు మరచి పోయినాము. అట్టి స్థితిలోనికి వారు ప్రయత్నించి తెచ్చినారు. వారి పతాకమును గురించి బాగా వర్ణచెప్పుటకు ఎంతయోనను జేయుచున్నారు. ఇప్పటి బాల ... ఆరాతే పెట్ట పడినది మన క్షత్రియా ... యూనియను జాకుకు సలాము జేయవలసినదే. దానియొక్క పవిత్రతను వర్ణ చెప్పుదురు. కాబట్టి మనపిల్లల మనస్సులందు మన పతాకోద్దేశములు నాటింప చేయవలెను. మన విద్యల నేర్పవలెను. కాబట్టి ఈజాతీయ పతాకము నెగురవేయుట యనగేమి దానియర్థము ఈ బాల బాలికలకు నాటునట్లు జేయవలెన దాని నెగురవేయుటవల్ల ఉండేకష్టములు అసాధ్యములు కూడ మీకు నేను జ్ఞాపకము చేయవలసి యున్నది. ౧౦ సం॥ ... ల అనుభవమునుబట్టి చెప్పుచున్నాను. మన మొక కార్యమును మొదలు పెట్టుటయేగాని అది సాంతం ముగుపరకును చూడము. కొంతవరకైన తర్వాత దానిని నిర్లక్ష్యము చేయుటయు దేశసేవ మాట మరచుటయు కలుగును. మన ప్రస్తుత పతాకముగూడ జాతీయోద్దేశము నిచ్చును. దానికెమక ... బాధలున్నవని కష్టము లున్నవని ఎప్పుడు. దానిలో వేలకొలది దేశభక్తులు కారాగృహమునకు వెళ్లినారని జ్ఞప్తికి తెచ్చుచుండును. దానియొక్క పవిత్రతను దాని గౌరవమును కాపాడుటకు బలము మీకిప్పుడుండవలెను.

(ఆంధ్ర)

మైలవరం నాటక సమాజము వారికి సన్మానము

తేది ౧౭-౭ జూలై రాత్రి మైలవరం బాలభారతి నాటక సమాజమువారి "సావిత్రి" ప్రదర్శింపబడినది. ఆరోజు విఖ్యాత నటకులగు శ్రీయుత సంజీవ రావు గారికి హైద్రాబాదులోని ఆంధ్ర వ్యాయామాభిలాషులు, సంగీత కళాభిమానులును, సుప్రసిద్ధ గాయకులునగు, శ్రీయుత మిష్టర్ లక్ష్మీనర్సయ్య హైకోర్టు వకీలు గారు ... గారు పతకము నొసంగి సన్మానించిరి. ఆంధ్ర నటకుల సత్కారమునందు శ్రీ లక్ష్మీనర్సయ్యగారు ... అభిమాన మెంతయో ప్రశంసనీయము. ఆరోజే హైద్రాబాదు వాసుల పక్షమున శ్రీ సంజీవ రావుగారికి రాజ హంసయను బిరుదు నొసగబడెను. శ్రీ సావిత్రిను ధరించి మనోహరమైన పాటలతోనే గాక, శాస్త్రోచితమైన హావ భావ ... నైపుణ్యముతో ప్రేక్షకులను రంజింపజేయగలుగు సంజీవ రావుగారికి రాజ హంసయను బిరుదెంతయు తగియున్నది. ఈ బిరుదు నొసంగుటలో ఆంధ్రప్రేక్షకులకు తమ యామోదమును తెలిపిరి. రాయ విశ్వేశ్వర నాథుగారు రాయ, కైలాసనాథు ... గారు వీరిలో ముఖ్యులు. నాటి సత్కారమందు పాలుగొన్న వారిలో శ్రీయుతులు సత్యనారాయణ రెడ్డిగారు. బి. ఏ. ... పోలీసు కమిషనరు. వెంకట ... బి. ఏ. ఎల్. ఎల్. బి., ... జగదీశ్వరయ్య గార్లు ముఖ్యముగా పేర్కొనదగినవారు. శ్రీయుత ... కులాభిమాన ... సమాజము వారిని సత్కరించిరి. ఒక ప్రేక్షకుడు.

పొలములకు ఎరువులు

పొలమునకు బలముగూర్చు పదార్థమే యని ఎరువని బరగుచున్నది. మొదట నీళ్ళను పెరటి పెంటకే యనగా పశువులపేడ, మూత్రము మొదలగు వానితో మిళితమైన చెత్తకే వర్తించెడిది. కాని క్రమముగ నితర బలకరములగు వస్తువులుకూడ నీ పేరుతో పిలువబడుచున్నవి. ఈ యెరువు లనేకరములు. స్థానికముగ లభించునట్టివి; విదేశములనుండి దిగుమతి చేయబడునట్టివి; కల్పితముగ తయారు చేయబడునట్టివి; మొత్తముమీద నన్నియుగూడ భూమిని సారవంతముగా జేయుటకే యుపయోగింపబడుచున్నవి.

పంటలను పండించిన కొలది భూసారము తగ్గిపోవుచుండునను విషయము భారత వ్యవసాయకు లెల్లరు నెరిగి యుండుననియే. అదిగాక యితర విదేశములయందు కన్న మన దేశపుపంట చాల హీనముగ నున్నది. స్పెయిన్, ఇటలీ దేశములలో యకరమునకు ౨౮ హం్రెడు వెయిటుల ధాన్యము పండుచుండగా మన దేశమున ౮ హం్రెడు వెయిటుల ధాన్యమును మాత్రమే పండింప గలుగుచున్నాము. చెరకు పంటయందు సయితము మనము చాల వెనుకబడియున్నాము. ప్రత్తి పంటలో గూడ మనలను ఈజిప్టు అమెరికా దేశములు పరాభూతులను గావించుచున్నవి. కెనడా అర్జెంటైను దేశముల గోధుమపంటను నిర్వర్తించినచో మనది ఒక స్వల్పమని మనోభావము గాకపోదు. మనస్థితి నాడు నాటికి చాల అధ్వానము కారణమగుచున్నది. మనము ప్రతి వత్సరమును చాల నష్టపోవుచున్నాము.

ఎరువు వేయకుండ నే వత్సరమున కావత్సరము పంట పండించుచున్న కొలదియు భూసారము తగ్గిపోవుచున్నది. పూర్వమునుండి పొలములలో పశువులను తిరుగాడ నిచ్చినయెడల కొంత ప్రయోజనకరముగానే యుండునుగాని నానాటికా యాచారము కూడ నదృశ్యమై పోవుచున్నది. గానుగపిండి, ఎముకలు ఎరువులుగా నుపయోగింపబడి భూమికి బలపడుటకు చాల తోడ్పడుచున్నవిగాని, యవియు నెక్కుడుగా విదేశముల కెగుమతియై పోవుచుండుటచే నవి కూడ భారత వ్యవసాయకులకు లభ్యముగాకుండ పోవుచున్నవి. భారత వ్యవసాయకులకు ఎముకల యెరువును తయారు చేయుటనుగూర్చి సలహానొసంగియున్నను ప్రభుత్వము వారు దినదినము హెచ్చిపోవుచున్న ఈ యెగుమతుల నాపుజేయుటకెట్టి ప్రయత్నములను గావింపకున్నారు. తైల మింతవరకుయెగుమతియైనను నెట్టి యుద్యోగము నుండగాని పేడమాత్రము మన పశువులును పొలములకును ముఖ్యావసరమై యున్నవి. [illegible] మనభూముల బాగును గోరువారమైన నీయెరువు కలయొక్కయు, పండియొక్కయు యుపయోగముల వివిధ ములైన సాధనసామగ్రి తీరవలసియున్నది.


సహజమగు యెరువులను వేయుట ఉత్తమ పద్ధతియైనను, వానినంత లభించుట దుస్సాధ్యము అగుటవలన కల్పితయెరువులనయిన తప్పక వేయవలసి యున్నది. అవి సయితము భూమికి మంచిబలమును గూర్చును. అమెరికాయందలి గోధుమపంట తగ్గుట కారంభించుట చూచి యెరువులను వేయుట ఆవశ్యకమని తెలిసికొని, ఆదేశస్థులు కల్పిత యెరువులను తయారుచేయుట కారంభించిరి. ఈ కల్పితయెరువుల వలనగూడ భూమికి గావలసిన సత్తువ చేకూరుననియు, మంచిపంటలు పండుననియు నిప్పటివారి యుత్పత్తి పరిమితియే విశదము చేయుచున్నది. పెరటి యెరువును గూర్చి భారత వ్యవసాయకులు బాగుగ నెరుగుదురు గాని, విద్యావిహీనతచే కల్పిత యెరువులను గూర్చిన విజ్ఞాన మంతగా వారికిలేదు. తత్పర్యవసానముగా నే వాని నెక్కుడుగా నుపయోగించుకొనచాలక మంచి పంటను బడయలేకున్నారు. సేద్యపు భూములన్నియు నొకేవిధముగ నుండక అనేక విధములుగ నుండును. కావున నాయా భూముల కనుకూలమగు కల్పిత యెరువులను వేసిననే మంచిపంట లభ్యమగును. కాని కల్పితయెరువులనేగాక సహజములగుయెరువులనుగూడ భారత వ్యవసాయకు లుపయోగించుచున్నట్లు లేదు. అసలు యెరువులనుగూర్చియే విస్మరించుచున్నట్లు గన్పట్టుచున్నది. నిరుపేదలగుటచే కల్పిత యెరువులకై అంతగా వ్యయము చేయజాలనివారైన మామూలు యెరువులవిషయమై తగు శ్రద్ధ వహించి యుండవలసినది. కాని అట్లును జరుగుటలేదు. పచ్చి యెరువులను వేయుటకిప్పుడెవ్వరును శ్రద్ధవహించుట లేదు. భూమిని బలపరచునట్టి జనుము, నీలి మున్నగు పైరులను వేయువారెవ్వరును గన్పడుటలేదు. ఇప్పటి భారత వ్యవసాయకుల అధ్వాన్నపు పరిస్థితులకు తోడు భూసారముగూడ పూర్తిగ నట్టిపోయినచో నింతలో వారిభ్యుదయమున కవకాశముండదు. ఇకనైన అన్నిటి మాట యటుంచి మన వ్యవసాయకులు తమ భూములను ప్రతివత్సరమును గోలుకొని తినుటకుమాత్రమే శ్రద్ధవహింపక, వానికి తగిన యెరువులను గట్టుటలో శ్రద్ధవహించుట విధి. మామూలు యెరువులనేగాక కల్పిత యెరువులనుగూడ నుపయోగించుట విహితము. ఇందువల్ల మంచిపంట పెరుగుటయేగాక [illegible] చాల వరకు బాగుపడగలదనుటకు సందియములేదు. అధికముగా నెన్నడు అలయక కలుగునో అన్ని సమస్యలు గూడ [illegible] తీరును. కావున ముఖ్యముగా సమస్త పొలములకును మంచియెరువులను కల్పితయెరువులనుగూడ వేసి యెక్కుడు పంట పండించుటకయి భారత వ్యవసాయకులు మునుముందుకు తప్పక ప్రయత్నము చేయవలసియున్నది. (తెలగ)

హైదరాబాదు బజారు ధరలు.

కోఠారపు లక్ష్మీనర్సయ్యగారు.
వర్తకులు ఉస్మానుగంజు హైదరాబాదు.

ధరలన్నియు హాలీలు.
పల్లా ౧౨౧ శేర్ల తూకం
సేరు ౮౦ తులములు.


(జ్యేష్ఠ బ॥ ౬—౭)	ధరలు.
పెద్దకందిపప్పు	రు॥ ౩౧ ౧ ౦
చిన్నకందిపప్పు కొత్తవి	౩౦ ౯ ౦
నాసకరాంబియ్యము	౨౪—౨౯ వరకు
కాశిపినోడిబియ్యము	౨౯—౩౫ ,,
యిలాయితి పలుసు చిన్నవి	౨౯ ౧ ౦
పేకుసన్న బియ్యము	౨౪—౨౯ ,,
గవుదబియ్యము	౨౮—౩౫ ,,
పినోడిబియ్యము	౪౫—౫౦ ,,
అరుకోటుబియ్యము	౨౯—౩౦ ,,
రామసాగరాలు పారెని	౨౪—౨౯ ,,
సన్నమిరిచి	౪౦ ౧ ౦
అంకపప్పు	౧౪ ౧౮ ౦
మినుములు	౧౪ ౯ ౦
శనగలు కొత్త విపరదెశి	౨౧ ౦ ౦
అంకలు	౧౫ ౧౨ ౦
యరగ్రిగోధుమలు కొత్తవిదెశి	౨౩—౨౮ వరకు
శరబతిగోధుమలు	౨౫ ౦ ౦
బజాసీగోధుమలు	౨౯—౩౦ వరకు
మక్కాగోధుమలు	౨౮ ౦ ౦
జలాలియగోధుమలు	౨౬, ౨౬—౨౭ వరకు
పచ్చజొన్నలు	౧౩ ౯ ౦
ఉల్లిగడ్డ	౯—౧, ౧౦ వరకు
నువ్వులు తెల్లవి	౪౨ ,,
పెసలు పచ్చవి	౨౨ ,,
గడ్డినువ్వులు	౨౯—౩౦ ,,
తెల్లపులువలు	౦ ౦ ౦
నల్లపులువలు	౧౮ ౦ ౦
పసుపు	౨౫ ,,
బెల్లము కొత్తవి	౨౭ ౦ ౦
కందులు కొత్తవి	౨౮ ౦ ౦
అలసందలు	౨౦ ౦ ౦
చింతపండు కొత్తవి	౨౦ ౦ ౦
కుసుమలు	౨౦ ౦ ౦
మెంతులు శేరు	౩ ౯ ౦
అమిదం శేరు	౬ ౦ ౦
ధనియాలు శేరు	౯ ౦ ౦
మంచినూనె శేరు	౭ ౧౨ ౦
ఎల్లిగడ్డ శేరు	౪ ౦ ౦
నెయ్యి శేరు ౧ శేరు	౬౨ ౦ ౦
నెయ్యి శేరు శేరు	౪౦ ౦ ౦
అల్లం శేరు	౪ ౦ ౦
వెండితులం	౧౦ ౦
బంగారం తులం ౧	౩౬ ౧౦ ౦
పావరను	౧౫ ౧౧ ౬
కోటు	౧౬ ౧౦ ౦
మొహరీ	౧౬ ౯ ౦



గోలకొండపత్రిక
... దక్కను
సంవత్సరము చందా రు. ౭-౦-౦
అర్ధ సంవత్సరము „ „ ౩-౧౨-౦
విడి ప్రతిక ౦-౧-౬

REG. No N. 45. REG. No. M. 2185





Printed and Published by S. Prathapa Reddy, at the Golkonda Press, Troop Bazaar, Hyderabad, Dn